కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా మీ ముందుకు వస్తారు : కెటిఆర్

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్త: కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా త్వరలోనే మీ ముందుకు వస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సోమాజీగూడలో మాజీ ఎమ్మెల్సీ సలీం ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా రేషన్ సరుకుల కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ముస్లింలకు రేషన్ కిట్‌లను అందించిన కేటీఆర్ మాట్లాడుతూ.. అల్లా దయతో అందరూ రంజాన్ సంతోషంగా జరుపుకోవాలని, గత కేసీఆర్ పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫాను అందించామని, పేద ముస్లింల పెళ్లికి షాదీముబారక్ ఇచ్చామన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పేదల పథకాలకు మంగళం పాడిందన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారి నియోజకవర్గ ప్రజలను మోసం

రంజాన్ తోఫాను అందిస్తున్న కెటిఆర్, చిత్రంలో సలీం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చేశాడన్నారు. తప్పంకుడా మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. మళ్లీ రంజాన్ తోఫాలను ప్రతి ముస్లింకు అందిస్తామన్నారు.

హైదరాబాద్ వార్త

కమర్షియల్ సిలిండర్లకు పెరిగిన డిమాండ్

బ్లాక్ మార్కెట్‌లో రూ.5వేలు ◀డొమెస్టిక్ సిలిండర్‌లదీ అదే దారి ◀కొరవడిన డొమెస్టిక్ సిలిండర్‌లపై నిఘా

బర్కత్‌పురలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని సిలెండర్ల సరఫరాపై నిలదీస్తున్న వినియోగదారులు

హైదరాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: నగరంలో కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో ప్రభావం ఫుడ్ ఇండస్ట్రీపై తీవ్రంగా పడింది. పెద్దపెద్ద హోటల్‌లు దీని ప్రభావాన్ని తట్టుకోలేక మూతపడ్డాయి. కొందరి వద్ద అరకొరగా ఉన్న కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల ధరలు మాత్రం కొండెక్కి కూర్చున్నాయి. సాధారణ ధరకు, ప్రస్తుతం మార్కెట్ ధరకు పొంతన లేకుండా పోయింది. తప్పనిసరి పరిస్థితిలో బ్లాక్ మార్కెట్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లను రూ 4వేలు పెట్టికూడా కొనకుండా ఉండలేని పరిస్థితి. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోకుండా ఉన్నప్పుడు తీసుకున్న ఆర్డర్‌లు కావచ్చు, ముకింగ్‌లు కావచ్చు. తప్పనిసరి పరిస్థితిలో గ్యాస్ వెనకాల పడాల్సిన పరిస్థితి వచ్చిందని కమర్షియల్ గ్యాస్ ఉపయోగించే హోటల్‌లు, క్యాటరింగ్ నిర్వాహకులు గుండెలు బాదుకుంటున్నారు. ధర ఎంతైనా దొరికిందే చాలని కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లు 19కేజీల ప్రమాణంలో ఉంటాయి. వీటి ధరలు 2105 వరకు ఉంది. కొన్ని ప్రాంతాల్లో రూ. రూ.3500లకు బ్లాక్‌లో లభిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో నాలుగువేలకు పైచిలుకు ధరలు పలుకుతున్నాయి. అయినప్పటికి బ్లాక్ మార్కెట్‌లో అమ్మకందారులను బతిమాలుకోవాల్సిన పరిస్థితి. ఇప్పటికే గ్యాస్ నిలువలు పూర్తిగా అయి పోవడంతో కొన్ని హోటల్‌లు తప్పని సరి పరిస్థితి లో అత్యధిక ధరలు చెల్లించి గ్యాస్‌ను కొంటున్నా రు. భారీ నష్టాలు రాకుండా జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు. కొన్ని హోటల్‌లు, రెస్టారెంట్‌లు, టిఫిన్ సెంటర్‌ల నిర్వాహకులు వివిధ రకాలైన వంటలను అందించే వారు కూడా చాలా వరకు తగ్గించి విక్రహిస్తున్నారు. అధికంగా గ్యాస్ వినియోగించే వంటకాలను విరమించుకొని తక్కువ గ్యాస్ ఉపయోగపడే వంటకాలను అందజేస్తున్నారు. కొన్ని హోటల్‌లలో కేవలం కాఫీలు, టీలు మాత్రమే అందజేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్‌లను కూడా కుదించారు. అప్పట్లో విక్రహించిన వంటకాలు అన్నీ కాకుండా కేవలం కొన్నింటికే పరిమితం చేశారు.

మూతపడ్డ హోటల్‌లు-ఇబ్బంది పడుతున్న హాస్టల్‌లు...

కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల సరఫరా లేకపోవడంతో నగరంలోని అనేక హోటల్‌లు మూతపడ్డాయి. హాస్టల్‌ల నిర్వాహకులు కూడా వారు అందజేసే ఫుడ్‌లలో కోతను విధిస్తున్నారు. సరిపడా గ్యాస్ సరఫరా లేని కారణంగా అయిల్‌లో చేసే వంటకాలకు స్వస్తీ పలికారు. హోటల్‌లలో ఇప్పటికే ఉన్న టూరిస్ట్‌లకు కూడా భోజనం పెట్టలేని స్థితిలో ఉన్న హోటల్‌లు తప్పనిసరి పరిస్థితిలో అధిక ధరలు చెల్లించి సిలిండర్‌లను కొనగోలు చేస్తున్నారు. చాలా వరకు హోటల్‌లను స్వచ్చందంగా మూసివేశారు. వ్యాపారాలను వదులుకున్నారు. హోటల్‌లలో ఉన్న వారిని ఖాలీ చేయాల్సిందిగా కోరుతున్నారు. బిర్యాని హోటల్‌లు కూడా చాలా వరకు క్లోజ్ చేశారు. కేవలం కట్టెలతో ఉపయోగించే బట్టీలు మాత్రమే కొనసాగుతున్నాయి. చాలా వరకు హోటల్‌లలో కట్టెల పొయ్యిపై వంటలు చేసే పరిస్థితి లేదు. కొందరు హోటల్‌ల నిర్వాహకులు కట్టెలను ఉపయోగించాలన్నా ధరలను కూడా పెంచేశారు. నిన్న, మొన్నటి వరకు కిలో రూ.10 ఉండగా ఏకంగా రూ. 25, 30కి పెంచేశారు. గ్యాస్ దొరకకపోవడంతో అత్యవసర పరిస్థితిలో కట్టెలను కొంటుండడంతో వాటికి డిమాండ్ పెరిగింది. కొన్ని రకాల కట్టెలను క్వింటాలుకు దాదాపు రెట్టింపు ధరలకు పెంచారు. దేవాలయాల్లో ప్రసాదాలు, అన్నదానాలు, తక్కువ ధరలకు భోజనాలు పెట్టే స్వచ్ఛంద సంస్థలు, ఉచితంగా టిఫిన్‌లు, భోజనాలు పెట్టే సంస్థలు గ్యాస్ సరఫరా నిలిచిపోవడం వల్ల సంవత్సరాల కాలంగా స్వచ్ఛంద సేవలు చేసేవారు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

-గ్యాస్ ఏజెన్సీలపై పెరుగుతున్న ఒత్తిడి

కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిపివేయాల్సింది అందిన ఆదేశాల మేరకు ఏజెన్సీలు పూర్తిగా నిలిపివేశారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద ఉన్న కొద్దిపాటి స్టాక్‌ను కూడా విక్రహించేశారు. నగరంలో దాదాపు 67 గ్యాస్ ఏజెన్సిలు ఉండగా కమర్షియల్ సిలిండర్‌లు 19వేల పైచిలుకు ఉన్నాయి. అలాగే గృహ అవసరాలకు వినియోగించే కనెక్షన్‌లు 18లక్షల 62వేలు ఉన్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటి వరకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లు మాత్రమే సరఫరా నిలివేశారు. కాగా గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌లకు కూడా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అత్యవసరంగా డొమెస్టిక్ సిలిండర్ అవసరమై సరఫరాదారులను కోరితే ధరలు విపరీతంగా పెంచేసి విక్రహిస్తున్నారు. కొందరు వ్యాపారులు తమ అవసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్‌లను చాలా కాలంగా వినియోగిస్తున్నారు. అలాంటి వారు సిలిండర్ కోసం తిప్పలు పడుతున్నారు. వీరి కారణంగా గృహ వినియోగదారులు కూడా ఇబ్బందులు పడకతప్పడం లేదు. 14.2 కేజీల డొమెస్టిక్ సిలిండర్ రూ.965 ఉండగా, కొందరు రూ. 19వందలు, రెండు వేలు తీసుకుంటున్నారు. ఇదేమంటే ఇష్టమైతే తీసుకోండి, లేదంటే పొండి అంటూ డిమాండ్ చేస్తున్నారు. కొందరు హోటల్‌ల యజమానులు గ్యాస్ ఏజెన్సీలతో ఉన్న కొద్దిపాటి పరిచయం కారణంగా సిలిండర్‌లు ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు. కమర్షియల్ సిలిండర్‌లు కాకపోయినా డొమెస్టిక్ సిలిండర్‌లైనా ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు. అసరమైతే ఎంత ధరైనా చెల్లిస్తామని ఆశ పెడుతున్నారు.

చాలా ఇబ్బందిగా ఉంది..హోటల్స్ నడపడం కష్టం..

-సుప్రభాత్ హోటల్ గ్రూప్ అధినేత ఎం.కృష్ణమూర్తి

దేశంలోనె అత్యంత పెద్దదైన దైన రైల్వే ఇండస్ట్రీ తరువాత పెద్ద ఇండస్ట్రీ ఫుడ్ ఇండస్ట్రీ అని హోటల్స్ అసోసియేషన్ నాయకుడు, సుప్రభాత్ హోట ల్ గ్రూప్ అధినేత ఎం. కృష్ణమూర్తి తెలిపారు. గ్యాస్ కొరతతో హోటల్స్ నడపడం చాలా కష్టంగా ఉంది. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ల సరఫరాను నిలిపివేయడం వల్ల హోటల్‌లలో సిబ్బందికి కూడా భోజనం పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలి. గ్యాస్ సరఫరాలో అంత రాయం తొలగించేందు కు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు చర్యలు తీసుకోవాలి.

ఉప్పల్ సర్కిల్‌లో ఎంఎంసి కమిషనర్ విస్తృత తనిఖీలు

రామంతాపూర్ పెద్ద చెరువు పరిసరాలను పరిశీలిస్తున్న ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : ఉప్పల్ ప్రధాన రహదారిలోని పలు ప్రాంతాల్లో గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పలువురు అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ ప్రధాన రహదారిలోని పిస్తా హౌజ్ సమీపంలో ఫుట్‌పాత్ అభివృద్ధి, రోడ్డు విస్తరణ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ పిస్తా హౌజ్ సమీపంలో ఫుట్ పాత్‌లపై వ్యర్థాలు వేశారని, ఇష్టారాజ్యంగా మూత్ర విసర్జన చేస్తున్నారని, దీనిని నివారించాలని సూచించారు. ఫుట్ పాత్‌లను అభివృద్ధి చేసి బహిరంగ మూత్ర విసర్జన లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. హబ్సిగూడ రహదారి వైపు ఉన్న ఫుట్‌పాత్, రోడ్డు మార్జిన్ ప్రాంతాన్ని తనిఖీ చేసి, జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఫుట్‌పాత్, రోడ్ సైడ్ మార్జిన్‌లలోని కొన్ని ప్రాంతాలు బహిరంగ మూత్ర విసర్జన మరియు వ్యర్థాలను పారవేయడం వల్ల అపరిశుభ్రమైన పరిసరాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఆయన అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు మరియు తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యుబిడి డైరెక్టర్, ఇతర బృందం సభ్యులు దీనిపై ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలపై కమిషనర్‌కు వివరించారు. పర్యావరణాన్ని మెరుగుపరచడానికి, ప్రజా స్థలాల దుర్వినియోగాన్ని నివారించడానికి, రోడ్డు మార్జిన్ మరియు ఫుట్‌పాత్ మధ్య మొక్కలను నాటాలని సూచించారు. రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీనివాసపురంలో వరద నీటి కాలువ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. చెరువు వద్ద పచ్చదనాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కారిడార్‌ను సర్వంగా సుందరంగా ముస్తాబు చేయాలని సూచించారు. ప్రజలకు తగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన సిఎంసి కమిషనర్ సృజన

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల గురించి కమిషనర్‌కు వివరిస్తున్న అధికారులు

హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.సృజన గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ట్రిబుల్‌ఐటి జంక్షన్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను పరిశీలించి పనుల పురోగతి నిర్మాణ కార్యక్రమాన్ని సమీక్షించి అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. డిఎల్ఎఫ్ నుండి బిహెచ్ఈఎల్ వరకు ఫ్లైఓవర్ పనులను మార్చి2027 లోపు పూర్తి చేయాలని, అలాగే ఐఎస్‌బి నుండి డిఎల్ఎఫ్ ,ఐఎస్‌బి నుండి గచ్చిబౌలి వరకు ఫ్లైఓవర్ పనులను వచ్చేఏడాది మేలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గచ్చిబౌలి-లింగంపల్లి అండర్‌పాస్ పనులను నవంబర్2027 లోపు పూర్తి చేయాలని సూచించారు. పనులను సమాంతరంగా చేపట్టి సమయాన్ని ఆదా చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. అలాగే పనులు పూర్తైన వెంటనే కూల్చివేత వ్యర్థాలు తవ్విన మట్టిని వెంటనే తొలగించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తైన తర్వాత వాటిపై అందంగా కనిపించేలా పెయింటింగ్‌ల కోసం ప్రత్యేకమైన ఆహ్లాదకరమైన థీమ్‌లను ప్రణాళిక చేయాలని కూడా సూచించారు

రంజాన్ మాసంతో పాతబస్తీ కళకళ

విద్యుత్ దీపాల కాంతులలో చార్మినార్ పరిసర ప్రాంతాలు

చార్మినార్, మార్చి 12 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్భంగా హైదరా బాద్ పాతబస్తీలోని మార్కెట్లు కొనుగోలుదారులతో కళకళ లాడుతున్నాయి. రంజాన్ పండుగ మరో వారం రోజులు ఉన్నందున వ్యాపారాలు జోరుగా జరుగుతున్నాయి. ముస్లింలకు రంజాన్ పెద్ద పండుగ కావటంతో పండుగకు కావలసిన వస్త్రాలు, రెడీమెడ్ దుస్తులు,ఇతర వస్తువులను ఖరీదు చేస్తున్నారు. చార్మినార్ నైట్ బజార్ రద్దీగా ఉంటున్నది. రంజాన్ సందర్భంగాచార్మినార్ సమీపంలోని లాడ్‌బజార్‌లో గాజుల అమ్మకాలు జరుగుతున్నాయి. మదీనా, పటేల్ మార్కెట్, గాడ్ గిఫ్ట్ మార్కెట్, బిజె మార్కెట్, ముంతాజ్ మార్కెట్‌తో పాటు పలు వస్త్రాల మార్కెట్లు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. పాతనగరంలోని మార్కెట్లు, దుకాణాలు తెల్లవారు జాము నాలుగు గంటలు వరకు తెరిచి ఉంటున్నాయి. ప్రతీ రోజు పాతబస్తీలో కోట్లాది రూపాయల వ్యాపారాలు జరుగుతున్నాయి.

బైరామల్‌గూడ ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ ఎరీనా అభివృద్ధి

హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌జోన్ సర్కిల్ 13 పరిధిలో సాగర్ రింగ్‌రోడ్డు వద్ద బైరామల్గూడ ఫ్లైఓవర్ కింద చేపట్టిన స్పోర్ట్స్ ఎరీనా అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం కార్పొరేషన్ వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ నగరంలో క్రీడా మైదానాలు మరియు క్రీడా వసతుల కొరతను దృష్టిలో ఉంచుకుని, యువత మరియు పిల్లలలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు నగరం లో క్రీడా మౌళిక వసతులను విస్తరించటం, యువతకు శిక్షణా అవకాశాలు కల్పించటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ అమలుచేస్తోందని తెలిపారు. ఈ నేపధ్యంలో బారామల్గూ ఫ్లైఓవర్ కింద అందుబాటులో ఉన్న స్థలాన్ని గుర్తించి, అక్కడ క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు నాలుగు పనులు మంజూరు చేయబడగా, వాటిలో మూ డు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, ప్రస్తుతం టాయిలెట్స్, ఛేంజింగ్ రూమ్‌ల నిర్మాన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఫేజ్ 1లో భాగంగా బాక్స్ క్రికెట్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టు, బ్యాడ్మింటన్ కోర్టు, వాలీబాల్ కోర్టు, స్కేటింగ్ రింగ్ ఉంటా యని, ఫేజ్ 2 లో భాగంగా ఫుట్‌బాల్ కోర్టు మరియు 10 మీటర్ల రేంజ్ రైఫిల్ షూటింగ్(6లేన్స్) అభివృద్ధి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రణాళికలు రూపొందించారని వెల్లడించారు. ఈ స్పోర్ట్స్ ఎరినా అభివృద్ధి ద్వారా నగరంలోని పిల్లలు, యువతకు ఆధునిక క్రీడా వసతులు అందుబాటులోకి రావటంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే అవకాశం కలుగుతుందని తెలిపారు.

మెట్రో ప్రయాణికులకు తీపి కబురు..

-ఫోన్‌పే 'ఆన్ ది గో కార్డు'

-ఇంటర్నెట్ లేకున్నా చెల్లింపులు

హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త

మీరు ప్రతి రోజూ హైదరాబాద్ మెట్రోలో ప్రయాణిస్తున్నారా? టికెట్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడలేక, చిల్లర సమస్యలతో విసుగు చెందుతున్నారా..? ఆన్‌లైన్ టికెట్ పొందే సమయంలో ఇంటర్నెట్ సిగ్నల్ అందక యూపీఐ పేమెంట్స్ ఫెయిల్ అవుతూ ఇబ్బంది పడుతున్నారా? అయితే మీకోసం ఒక అదిరిపోయే న్యూస్. హైదరాబాద్ మెట్రో ప్రయాణికుల కోసం ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే రూపే 'ఆన్ ది గో' కార్డును అందుబాటులోకి తెచ్చింది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు కింద ఫిన్‌టెక్ సంస్థ ఈ సేవలను ప్రారంభించారు. ఇంటర్నెట్ లేకపోయినా, ఆఫ్‌లైన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా ఈ కార్డుల ద్వారా రవాణా చెల్లింపులు చేసేందుకు ఈ

కార్డు ఉపయోగపడుతుంది. తొలి దశలో భాగంగా ప్రయాణికులు హైదరాబాద్ మెట్రో టికెట్ కౌంటర్ల వద్ద ఈ ఆన్‌దిగో కార్డును కొనుగోలు చేయొచ్చు. ప్రయాణికుల తమ ఫోన్ నంబరుకు వచ్చే ఓటీపీ ధ్రువీకరణ పూర్తయిన తర్వాత.. మెట్రో టికెట్ కౌంటర్ సిబ్బంది ద్వారా కార్డును కొనుగోలు చేయొచ్చు. ఆ కార్డుకు యూపీఐ లేదా ఇతర కార్డుల ద్వారా డబ్బులు జమ చేసుకోవచ్చు. ఈ ఆన్‌దిగో కార్డు ప్రీపెయిడ్, స్టోర్డ్ వాల్యూ విధానంలో పని చేయనుంది. అంటే, డబ్బులు నేరుగా కార్డులో నిల్వ అవుతుంది. దీని ద్వారా ఇంటర్నెట్ లేని ప్రాంతాల్లోనూ ప్రయాణికులు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ట్యాప్‌అండ్‌పే పద్ధతిలో రవాణా చెల్లింపులు చేసే వీలు కల్పించారు. ఈ కార్డులో గరిష్ఠంగా రూ.2 వేల వరకు బ్యాలెన్స్ వేసుకోవచ్చు. ఆఫ్‌లైన్ ద్వారా కూడా ఒకేసారి గరిష్ఠంగా రూ.500 వరకు లావాదేవీ నిర్వహించుకునే సౌకర్యం కల్పించారు. నెగరంలో ఈ కార్డులు జారీ చేస్తున్నప్పటికీ.. దేశవ్యాప్తంగా రవాణా సంస్థల్లో చెల్లింపుల కోసం ఉపయోగించుకోవచ్చు. ముంబయి, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు సహా నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు అందుబాటులో ఉన్న మెట్రోలు, బస్సులు, ట్రైన్లు, టోల్‌ప్లాజాలు, పార్కింగ్ తదితర కేంద్రాలన్నింటిలోనూ ఈ కార్డును ఉపయోగించుకోవచ్చు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా ఉన్న మరిన్ని రవాణా సంస్థలతో అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఫోన్‌పే పేమెంట్స్ హెడ్ దీప్ అగర్వాల్ వెల్లడించారు. ఈ కార్డు ద్వారా ఇబ్బందుల్లేని ప్రయాణం చేయవచ్చునని చెప్పారు.

23 సార్లు పొడిచాడు..

- నిందితుడిని అరెస్ట్ చేసిన మధురానగర్ పోలీసులు

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్త: తాను చెల్లించిన డబ్బును, పనిచేసిన రోజుల జీతాన్ని తిరిగి ఇవ్వలేదన్న కసితోనే కన్సల్టెన్సీ నిర్వాహకుడైన జగ్గవరపు శశికిరణ్‌రెడ్డి (35)ని నిందితుడైన పొల్లమారి శెట్టి ప్రభుకుమార్ అలియాస్ షాను(19) కత్తితో 23 సార్లు పొడిచి హతమార్చినట్లు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి అందుకు సంబంధించిన వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు. ఉద్యోగం కోసం చెల్లించిన డబ్బులతోపాటు, చెల్లించిన జీతం ఇవ్వాలంటూ బెస్ట్ గ్రూప్ ఆఫ్ సర్వీసెస్ జాబ్ కన్సల్టెన్సీ కార్యాలయా నికి నిందితుడైన ప్రభుకుమార్ వచ్చాడు. మధ్యాహ్నం 2.25 గంటల ప్రాంతంలో నిందితుడు శశికిరణ్ ఉన్న గదిలో నుంచి బయటకు కత్తితో వచ్చాడు. అదే సమయంలో ఎదురుగా ఉన్న హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న దూలిపాడు అక్షయ(23)పై కత్తితో దాడికి పాల్పడి అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుడు వెళ్లిన తరువాత సిబ్బంది వెళ్లి చూడగా శశికిరణ్ రక్తపు మడుగులో పడి ఉన్నాడని, శరీరంపై దాదాపు 23 కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. అతన్ని ఆస్ట్రో ప్రైమ్ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడన్నారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద ఒక ఐఫోన్‌తోపాటు దొంగిలించిన నాలుగు సెల్‌ఫోన్లు, కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. సమావేశంలో ఎస్సైలు భానుచందర్, సుష్మ పాల్గొన్నారు. ఏసీపీ సామల వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో ఈ కేసును దర్యాప్తు చేశారు. 24 గంటల్లో కేసును ఛేదిం చిన ఇన్‌స్పెక్టర్, క్రైం పోలీసులను ఏసిపి అభినిందించారు.

అశోక్‌నగర్ నాలా వంతెన సమీపం నుంచి ట్రాఫిక్ మళ్లింపు

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం, అశోక్‌నగర్ సమీపంలోని అరవింద్‌నగర్ హుస్సేన్ సాగర్ సర్ఫస్ నాలా వంతెన సమీపం నుంచి ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన ట్రాఫిక్ మళ్లింపులపై ఒక ప్రకటన చేస్తూ, జాయింట్ పోలీస్ కమీషనర్, ట్రాఫిక్, డి.జోయల్ డేవిస్ ఆదేశాలను అనుసరించి, నాలా వంతెన కూల్చివేత మరియు పునర్నిర్మాణ పనుల దృష్ట్యా శుక్రవారం నుంచి ఆప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పేర్కొన్నారు. నాయిని నరసింహారెడ్డి స్టీల్ నరబిడ్జ్ క్రింద ఉన్న పిల్లర్ నెంబర్ 16 నుంచి 17 మధ్య రహదారుల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 9 నుంచి ఇందిరాపార్కు క్రాస్‌రోడ్డు వైపు వెళ్లే వాహనాలు (ద్విచక్ర వాహనాలు మినహా) అశోక్‌నగర్ నరకాస్ రోడ్స్ వద్ద మళ్లించబడతాయని, ఇవి అశోక్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, బాకారం బ్రిడ్జ్, ఎల్‌ఐసి కాలనీ, బండమైసమ్మ క్రాస్‌రోడ్డు, ధర్నాచౌక్ మీదగా ఇందిరాపార్కు క్రాస్‌రోడ్డుకు చేరుకోవాలని సూచించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్డు నుంచి ఇందిరాపార్కు వైపు వెళ్లే వాహనాలు అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డు వద్ద మళ్లించబడి, అశోక్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, బాకారం బ్రిడ్జ్, ఎన్ఐసి కాలనీ, ధర్నాచౌక్ మీదగా ఇందిరా పార్కు చౌరస్తాకు చేరుకోవాలని, అదే విధంగా బాకారం నుంచి ఇందిరాపార్కు చౌరస్తాకు వెళ్లే వాహనాలు(ద్విచక్రవాహనాలు మినహా) బాకారం బ్రిడ్జ్ వద్ద కుడివైపుకు మళ్లించబడి, ఎల్‌ఐసి కాలనీ, బండమైసమ్మ క్రాస్‌రోడ్స్, ధర్నాచౌక్ మీదగా ఇందిరాపార్కు చౌరస్తాకు చేరకుంటాయని వివరించారు. ప్రయాణికులు తాజా ట్రాఫిక్ సమాచారం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ మరియు ఎక్స్ ఖాతాలను అను సరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నెంబర్ 9010203626కు కాల్ చేయాలని సూచించారు.

ఆస్తిపన్ను వసూళ్లకు 'ఓటిఎస్ స్కీం'

-వడ్డీపై 90శాతం రాయితీతో వన్‌టైం సెటిల్‌మెంట్

-అసలు, మరో 10శాతం వడ్డీ కడితే అంతా క్లియర్

-ఈనెల 31వరకు చెల్లించే అవకాశం

హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలోని ఆస్తిపన్ను బకాయిదారులకు భారీ ఊరటనిస్తూ వన్ టైమ్ స్కీమ్ (ఓటిఎస్)ను ప్రకటించింది. దీర్ఘకాలంగా పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిలపై ఉన్న వడ్డీలో 90 శాతాన్ని మాఫీ చేస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషన్ ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఈరాయితీ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రైవేట్ ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులకు కూడా వర్తిస్తుందని తెలిపారు. ముఖ్యంగా బకాయి పడ్డ ఆస్తిపన్ను మొత్తంతో పాటు, దానిపై పేరుకుపోయిన వడ్డీలో కేవలం 10 శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం వడ్డీని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తుంది. అయితే ఈ రాయితీని పొందాలంటే పన్ను మొత్తాన్ని అలాగే 10 శాతం వడ్డీని ఒకే విడతలో చెల్లించాల్సి ఉంటుంది. ఈపథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయడంతో పాటు, పన్ను చెల్లింపుదారులపై ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించాలన్న ప్రతిపాదనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈఓటిఎస్ స్కీం ఈనెల 31వరకు మాత్రమే వరిస్తుందని బకాయిదారులు దీన్ని గమనిం చాలని సూచించారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగరవాసులు తమ ఆస్తిపన్ను బకాయిలను క్లియర్ చేసుకోవాలని కమిషనర్ కోరారు. కోరుతున్నారు.

ఎగవేత దారులపై చర్యలు..

మున్సిపల్ కార్పొరేషన్ల ప్రధాన ఆర్థిక వనరైన ప్రాపర్టీ ట్యాక్స్‌ను వర్తమాన ఆర్థిక సంవత్సర లక్ష్యానికి తగిన విధంగా వసూలు చేసుకునేందుకు అధికారు



లు సిద్ధమయ్యారు. రొటీన్ గా జరుగుతున్న వర్తమాన ట్యాక్స్ బాకాయిల వసూళ్లతో మూడు కార్పొరేషన్లలో కలిపి ఇప్పటి వరకు రూ. 2 వేల కోట్లపై చిలుకు ట్యాక్స్ కలెక్షన్ వసూలు కాగా లక్ష్యానికి మిగిలిన రూ.వెయ్యి కోట్లను ఈ నెలాఖరులోగా వసూలు చేసుకునేందుకు అధికారులు వ్యూహాన్ని సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఏళ్ల తరబడి కోట్లాది రూపాయల ఆస్తి పన్ను ప్రాపర్టీ ట్యాక్స్ ఎగవేస్తున్న బడా బాబులు, బడా సంస్థలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. సామాన్యుల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ఎన్నో ఏళ్లుగా పన్ను చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్న కార్పొరేట్ సంస్థలు, హోటళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల జాబితాను సిద్దం చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రాపర్టీ ట్యాక్స్ భారీగా బకాయి పడ్డ ఆస్తులను సీజ్ కూడా చేస్తున్నారు. ప్రధానంగా నగరంలోని జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ వంటి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లోని ప్రముఖ కమర్షియల్ ప్రాపర్టీల యజమానులే ఈ ఎగవేతదారుల జాబితాలో ఉన్నట్లు తెలిసింది. నగరవ్యాప్తంగా కేవలం కమర్షియల్ ఆస్తుల నుంచే జీహెచ్ఎంసీకి సుమారు రూ.900 కోట్ల నుంచి రూ. వెయ్యి కోట్ల వరకు టాక్స్ పేరుకుపోయినట్లు తెలుస్తుంది.

మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ : ఎమ్మెల్యే తలసాని

మోండా మార్కెట్‌లోని ఇస్లామియా మజీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 12 ప్రభాతవార్త: ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం రాత్రి మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఉపవాస రోజా చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు చేపడుతారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రంజాన్‌కు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో పాటు రంజాన్ కిట్లను అందజేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, శివయాదవ్, నాగులు, మహేష్ యాదవ్,మహేందర్, మజీద్ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు అమీద్, ప్రతినిధులు సాబేర్ జానీ, అజ్మత్,జబ్బార్, నయీం పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న నాయకులు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

ప్రగతి నగర్ కమాన్ వద్ద ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఫర్నిచర్ షాప్ దుకాణదారుల సమస్యలను కేపీ వివేకానంద గౌడ్‌కి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివరించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి ఎమ్మెల్యేను కలిసి బాధిత దుకాణదారుల ఆర్థిక పరిస్థితులను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, బాధితులకు తగిన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జలగం చంద్రయ్య, నిరుడు యాదగిరి, అంజన్ కుమార్ యాదవ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

15న హనుమకొండలో 'హమాలీ మహాగర్జన సభ'

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు ఖలీల్ అహ్మద్, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు

సైఫాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన హనుమకొండలో డిమాండ్ల సాధన కోసం 'హమాలీ మహా గర్జన సభ' నిర్వహిస్తున్నామని యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మహాగర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.వి.శివకుమార్ తదితరులు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పది నుంచి 20 లక్షల మంది హమాలీలు వివిధ జిల్లాల్లో పనిచేస్తున్నారని, ఇందులో పది లక్షల మంది తమ యూనియన్‌లో సభ్యులుగా కొనసాగుతున్నారని చెప్పారు. మహారాష్ట్రలో తరహా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హమాలీ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, వేతనంతో కూడిన సెలవులు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర డిమాండ్లను అమలు చేయాలని కోరారు. పై డిమాండ్లపై హమాలీ మహాగర్జన సభలో రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధుల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆపైన జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో హరిబాబు, ఉగ్రం యాదవ్, రాములు, రాజు పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయించడం హర్షణీయం

-ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న విజయారెడ్డి తదితరులు

హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:

నిమ్స్ అభివృద్ధిలో భాగంగా ఎర్రమంజిల్‌లో ఇండ్లు కోల్పోయిన తొమ్మిది మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించడంపై ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు అందరికీ అండగా నిలబడుతుందని అన్నారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాడు ఇండ్లు కోల్పోయిన తొమ్మిది మంది మహిళలతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని పేర్కొంటూ ఎర్రమంజిల్ లోని కొంతమంది ఇండ్లను ఇష్టారాజ్యంగా కూల్చివేతలు చేశారని, అందులో తొమ్మిది మందికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్రమంజిల్ లోనే ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి.ఒ విడుదల చేయడం హర్షణీయం అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా ఇంట్లో పేషెంట్ ఉన్నా కూడా చూడకుండా కూల్చివేతలు చేశారని, అప్పటి నుండి తాము న్యాయస్థానంలో ఇదే విషయమై పోరాటం చేస్తున్నామన్నారు. పేదల పార్టీగా పేరున్న తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల సహకారంతో ఈ తొమ్మిది మంది మహిళలకు ఇదే ఎర్రమంజిల్‌లో ఇండ్ల స్థలాలను కేటాయిస్తూ జి.ఒ ను తేవడం సంతోషకరం అని అన్నారు. ఈకార్యక్రమంలో తస్లీమ్ బేగం, విజయలక్ష్మి లతో పాటు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలను అరికట్టేందుకు సిసి కెమేరాలు ఎంతో మేలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో సీసీటీవీ కెమరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 12 ప్రభాతవార్త: నేరాలు,ప్రమాదాలను, సంఘ విద్రోహ శక్తులను అరికట్టడంతో పాటు వారిని వెంటనే గుర్తించేందుకు సీసీటీవి కెమరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ తన సొంత నిధులతో రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో రూ.2 లక్షల విలువ చేసే సీసీటీవి కెమరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ఒక సీసీకెమరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. దొంగతనాలు, ప్రమాదాలు,దాడులు వంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు సీసీకెమరాల ద్వారా నిందితులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సులువు ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు సంతోష్ యాదవ్ వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అదే విధంగా మోండా డివిజన్ వివిధ ప్రాంతాల్లో సీసీకెమరాలు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్రబోయిన వైష్ణవి యాదవ్,మోండా డివిజన్ అధ్యక్షులు ఆర్.డి.నాగేశ్ యాదవ్, బస్తీ నాయకులు డి.బాబురావ్,రౌతు రాజయ్య, సాంబయ్య,యూత్ అధ్యక్షుడు పి.నర్సింగ్ రావ్, ఆశీర్వాదం ,శివ, రేపాల వెంకటేశ్వర్లు,అరుణ్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి గౌరవించాలి : శివబాలాజీ, అంజనీరాజన్

పురస్కారాలందుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులతో శివబాలాజీ, రామకృష్ణ, అంజలి, జగజీవన్‌రెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 12 ప్రభాతవార్త : విద్యార్థుల్లో నిగూఢంగా దాగివున్న ప్రతిభను వెలికితీసి, గుర్తించి గౌరవిస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని ప్రముఖ నటుడు, శివబాలాజీ, మెరిడియన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ డీన్ అంజలిరాజన్, మాస్టర్‌గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఇండియా వైస్‌ఛైర్మన్ డా. కొలను జగజీవన్‌రెడ్డి అన్నారు. కింగ్‌కోటి, బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఘనంగా జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ (ఐబిఓ) జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన శివబాలాజీ, అంజలి రాజన్, జగజీవన్‌రెడ్డిలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులను ఈ వేడుకల్లో ఘనంగా సన్మానించి పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈయేడాది నిర్వహించిన మొదటిస్థాయి పరీక్షల్లో సుమారు 20వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో అత్యంత ప్రతిభావంతులైన 2వేల మంది విద్యార్థులు జోనల్‌స్థాయి పరీక్షలకు అర్హత సాధించగా తుది పోటీలో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిల్లో టాపర్లుగా నిలిచిన 250మంది విద్యార్థులను పురస్కారాలతో గౌరవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ 2026-27 విద్యాసంవత్సరం పరీక్షా క్యాలెండర్‌ను అతిథుల చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ వేడుకల్లో డా. పి.భువనేశ్వరి, డా.శ్రీపూజ సిద్ధమశెట్టి, సుహాసిని పాణ్యం, డా. కపిల్‌దేవ్, వి.పి. లతాప్రభాకర్, కావ్య, ప్రశాంతి, శంకర్, నయీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. చివరిగా అతిథుల చేతులమీదుగా విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు ప్రదానంచేసి శుభాశీస్సులు అందజేశారు.

మహిళ బిల్లులో బిసిమహిళలకు సబ్ కోటా కేటాయించాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

మహిళా నాయకులను సన్మానిస్తున్నజాజుల శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, మణిమంజరి, డాక్టర్ రమ తదితరులు

హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:

చట్టసభలలో అన్ని వర్గాల మహిళలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పించే వరకు పోరాడి సాధించాలని, అప్పుడే మహిళా సాధికారత లభిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో మహిళా దినోత్సవాన్ని బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టసభలలో మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లును ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల మహిళలకు అందులో సబ్ కోట కల్పించకపోవడం చాలా అన్యాయం అన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట లేకపోవడం మూలంగా మహిళా బిల్లు అమలు జరిగిన అగ్రకుల నాయకులు కుర్చీలలో వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళా బిల్లు పేరుతో చట్టసభలోకి అడుగు పెడతారన్నారు. బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మని మంజరి, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ లు మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతూనే మీకు ఒక వైపు పోటీ ప్రపంచం పురుషులతో సమానంగా ఎదగడానికి సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని, ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుపై ప్రత్యేకంగా చర్చించి మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట కల్పించాలని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు లేకుంటే పార్లమెంట్ ముట్టడి చేపడతామని వారు హెచ్చరించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 40 మంది మహిళ నేతలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ చైర్మన్ డాక్టర్ రమణ నాయక్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ గౌడ్, బీసీ మహిళ నేతలు రాధా రాణి, తారకేశ్వరి, జ్యోతి, సమతా యాదవ్, సంధ్యా రాణి, సుజాత, ఉమాదేవి, మీనా, సరిత, విజయ లక్ష్మి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టాలని జలమండలి అధికారులకు వినతి

కలుషిత నీటి సరఫరాను అరికట్టాలని జల మండలి అధికారులకు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నేత నీరుడు శేఖర్ ముదిరాజ్.

నార్సింగి, మార్చి 12 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్ డివిజన్ పరిధిలోని దర్గా కలిస్కాన్ ప్రాంతంలో సరఫరా అవుతున్న కలుషిత నీటిని అరికట్టాలని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని కోరుతూ బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ జల మండలి జీఎం జవహర్ అలీకి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా దర్గా కలిస్కాన్ ప్రాంతంలో మురుగునీరు మంచినీటి పైప్‌లైన్‌లో కలిసి నల్లాల ద్వారా ఇళ్లకు సరఫరా అవుతుందన్నారు. ఇళ్లల్లో నల్లాల ద్వారా మంచినీటిని పట్టుకుంటున్న సమయంలో దుర్వాసన వస్తుందని, ఈ నీటిని తాగడానికి కాదుకదా కనీసం వాడుకునేందుకు కూడా వీలులేకుండా ఉందన్నారు. ఈ అపరిశుభ్రమైన నీటిని తాగి ప్రజలు అనారోగ్యం పాలయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. జల మండలికి సకాలంలో ప్రజలు నీటి బిల్లులు చెల్లిస్తున్నా, నాణ్యమైన మంచినీటిని సరఫరా చేయడంలో అధికారులు అలసత్వం వహించడం మంచిది కాదన్నారు. వెంటనే జల మండలి అధికారులు స్పందించి ఈ కలుషిత నీటి సరఫరాను అరికట్టాలని, శుద్ధమైన నీటిని ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. అధికారులు స్పందించకపోతే బాధిత ప్రజలందరిని పోగు చేసుకొని జల మండలి కార్యాలయం ముందు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తామని నీరుడు శేఖర్ ముదిరాజ్ హెచ్చరించారు. వినతిపత్రం అందుకున్న జిఎం జవహర్‌అలీ వెంటనే స్పందిస్తూ వెంటనే మంచినీటి పైప్‌లైన్‌లకు మరమ్మత్తులు చేయించి, శుద్ధమైన నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారని శేఖర్ ముదిరాజ్ తెలిపారు.

మరణించిన ఉపాధ్యాయ కుటుంబానికి రూ.6 లక్షల చెక్కు అందజేత



కొండయ్య కుటుంబానికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

ఒక్కరి కొరకు అందరం.. అందరి కొరకు ఒక్కరం అనే నినాదంతో నిర్వహిస్తున్న ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కార్యక్రమం మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని జవ హర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్న కొండయ్య ఇటీవల జనవరిలో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన టీఎస్ యుటిఎఫ్ నాయకుడిగా, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ సభ్యుడిగా ఉండడంతో, టీఎస్ యు టిఎఫ్ మేడ్చల్ జిల్లా తరఫున ఆయన కుటుంబానికి రూ.6 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం ఆయన పనిచేసే సిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జవహర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. అజం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ,రాష్ట్ర నాయకులు మాణిక్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, కాప్రా మండల ఎంఈఓ నరసింహులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. జయసింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి మదన్ రెడ్డి, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి

: హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు ఖాలీద్ సైపుల్లా

రంజాన్ మాసం సందర్భంగా ఈద్ కా తోఫా పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,మార్చి 12 ప్రభాతవార్త :

మైనార్టీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం తరుపున గురువారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, బహుదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన మైనార్టీల కుటుంబాలకు ఈద్ కా తోఫాను ఆయన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాహుల్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ ఖాలీద్ సైపుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని తెలిపారు.హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ఈద్ కా తోఫా పంపిణీ జరిగిందని ఆయన తెలియజేశారు.బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాహుల్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ మీడియా ఇంఛార్జిమహ్మద్ నసీర్,కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్,బానుచందర్ యాదవ్ పాల్గొన్నారు.

తుర్కా చెరువులో డ్రైనేజీ వాటర్

తురకచెరువులోని నీటిని మోటార్ల ద్వారా బయటికి పంపిస్తున్న అధికారులు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

చదివిస్తే ఉన్న మతి పోయిందంట అట్లా ఉంది మన ఇంజనీరింగ్ అధికారుల పనితీరు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి పదవీకాలంలో తురకచెరువు సమీప కాలనీయులైన ఆర్జీకే సాయి నగర్, రామ్‌కి బ్యాక్ సైడ్ వర్షం నీరు తురకచెరువులో కలవడానికి అని ఏర్పాటు చేసిన పైప్ లైన్స్, కల్వర్టు ఆయా కాలనీల డ్రైనేజీ అంతా తుర్కా చెరువులోకి రావడానికి ఏర్పాటు చేసినట్టుగా ఉంది. దాదాపు 2018 వరకు తుర్కా చెరువులో ఎలాంటి డ్రైనేజీ అనేది కలవకపోవడం ద్వారా చెరువులో స్థానిక ముదిరాజ్ కులస్తులు చేపల పెంపకం చేపట్టేవారని, ఎప్పుడైతే నిజాంపేట గ్రామపంచాయతీ నుండి కార్పొరేషన్‌గా అవతరించిందో అప్పటి పాలకమండలి ముందు చూపు లేకపోవడం, టెండర్స్ ద్వారా వచ్చే డబ్బులకు కక్కుర్తి పడుతూ ఇంజనీరింగ్ అధికారుల పనితీరు వల్ల సమీప కాలనీల నుండి డ్రైనేజీ మొత్తం తురక చెరువులో కలవడం ద్వారా గుర్రపు డెక్క పేరుకుపోయింది. ఒకవైపు దోమల సమస్యతో పాటుగా చెరువులో డ్రైనేజీ కలవడం ద్వారా దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్నిసార్లు స్థానిక కమిషనర్‌కి వినతి పత్రాలు సమర్పించిన చర్యలు మాత్రం శూన్యం. అప్పటి బిఆర్ఎస్ కార్పొరేటర్లు కేవలం దుర్గ చెరువులోని గుర్రపు డెక్కన్ తొలగించడానికి టెండర్ల ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని వారికి తురకచెరువు అక్షయపాత్రలాగా దొరికింది. కానీ ప్రస్తుతం హైడ్రా ద్వారా తురకచెరువు సుందరీకరణలో భాగంగా ఒకవైపు తురక చెరువులో ఉన్న నీటిని మోటార్ పంపుల ద్వారా బయటికి పంపిస్తూ ఉంటే మరోకవైపు సాయి నగర్ రాజీవ్ గృహకల్ప, మై టౌస్క్ నుండి వచ్చే డ్రైనేజీ మాత్రం చెరువులోకి వరద ప్రవాహం లాగా వచ్చి చేరుతుంది. ముందుగా బయటి నుండి వచ్చే డ్రైనేజీ చెరువులు కలవకుండా చూడవలసిన అధికారులు దాన్ని యధాతథంగా వదిలేసి మోటార్ల ద్వారా చెరువులో ఉన్న నీళ్లను మాత్రం పంపే మహా ప్రయత్నం చేస్తున్న అధికారుల తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. మొన్నటికి మొన్న కూడా ఇంజనీరింగ్ అధికారులకి ఈ విషయం తెలియజేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ముందుగా చెరువులోకి వివిధ కాలనీల ద్వారా వచ్చే డ్రైనేజీ ప్రవాహాన్ని మళ్ళించడం ద్వారా దోమల సమస్య, గుర్రపు డెక్క సమస్యతో పాటుగా చెరువు సుందరీకరణ పనులు కూడా త్వరగా పూర్తవుతాయని, ఆ విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అధికారులకు సూచించారు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దురక్రమణ దాడులపై ఖండన

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న షేక్ షావలి, సునీత, సంతోష్‌నాయక్, కళక్క తదితరులు

సైఫాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ విస్తరణ కాంక్షతో ఇరాన్‌పై జరుపుతున్న సామ్రాజ్యవాద దురాక్రమణ దాడులను సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడి పార్టీ తీవ్రంగా ఖండించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ అధిపత్య దుక్రమణ దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 23న ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి మాట్లాడుతూ అంతర్జాతీయ సమాజాన్ని, న్యాయ సూత్రాలను ఉల్లంఘించి ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంఫ్ ఏకపక్ష దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని, తక్షణమే ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మల్లెపలి ప్రభాకర్, సంపంగి పద్మ, చిట్టిబాబులను పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. చంద్రపుల్లారెడ్డి పార్టీ పేరుతో వారు ఏలాంటి ప్రకటనలు జారీ చేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు సునీత, బానోతు సంతోష్‌నాయక్, సైదులు, శ్రీనివాస్ కళక్క, తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : నర్మధ

మహిళా దినోత్సవ వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మధ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 12 ప్రభాతవార్త:

మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి బోయిన్‌పల్లి సీతారాంపూర్‌లో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల సాధికారత చట్ట బద్ధత హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు పురుషుల కంటే దీటుగా అన్నిరంగాల్లో ప్రతిభకబర్చాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

కంటోన్మెంట్ బోర్డు సిఇఓతో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ

కంటోన్మెంట్ బోర్డు సిఇఓతో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ బోర్డు సిఇఓ అరవింద్ కుమార్ ద్వివేదితో గురువారం ఎమ్మెల్యే శ్రీగణేష్ బోర్డు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలో ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగను జరుపుకునేలా అన్ని దర్గాలు, మజీద్‌లు, వీధులన్నీ శుభ్రంగా ఉండేలా, వీధి దీపాలు అన్ని పూర్తి స్థాయిలో వెలిగేలా, డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ అన్నీ క్లీన్ గా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వేసవిలో నియోజకవర్గ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా పాడైపోయిన బోర్లను బాగు చేయించాలని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించడంతో సిఇఓ సంబధిత అధికారులకు వెంటనే తన కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలోనే తగిన ఆదేశాలు జారీ చేసి, పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో వీరితో పాటు హెల్త్ వాటర్ డిపార్ట్మెంట్ ల అధికారులు దేవేందర్, శశాంక్ పాల్గొన్నారు.

కేంద్రం 130 కులాల జాబితా ప్రకటించాకే జనగణన జరపాలి : పవీణ్ కుమార్

హైదరాబాద్, మార్చి 12 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిసి కులాలకు మరో అన్యాయం జరుగనుందని సోమ వంశ క్షత్రియ (సారోళ్ల) కుల సంఘం చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరేద ప్రవీణ్ కుమార్ అన్నారు. జనగణన కార్యక్రమం ఈ ఏడాది మే నుండి ప్రారంభం కానుందని,అయితే ఈ జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా జనగణనలోకి తీసుకోవడం జరుగుతోందన్నారు.ఇందులో బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా ఇప్పటికే గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను ఇంకా చేర్చడం జరగలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు బిసి కమిషన్ చైర్మన్ కూడ లేఖ ద్వారా ఈ మధ్యలో తెలియజేయడం జరిగిందని గుర్తు చేశారు.

లైంగిక వేధింపుల కేసులో దోషికి 5 ఏళ్ళ జైలుశిక్ష

చాంద్రాయణగుట్ట, మార్చి 12, ప్రభాతవార్త : ఎనిమిదేళ్ళ మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి కోర్టు 5 ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించింది. చాంద్రాయ ణగుట్ట పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన కేసు వివరాలు... జీ.ఎం. కాలనీకి చెందిన అబ్దుల్ ఖయ్యూమ్ (23) అరబిక్ ఉపాధ్యాయుడు. 2019లో తన వద్దకు చదువుకోవటానికి వచ్చిన మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. సెల్‌ఫోన్ ఆశ చూపి లైంగికదాడికి యత్నించాడు. బాలిక గట్టిగా కేకలు వేయటంతో అక్కడి నుండి పారిపోయాడు. బాధిత బాలిక తల్లి చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కేసును విచారించిన నాంపల్లిలోని ప్రత్యేక సెషన్ జడ్జి జి.ఉదయ్ భాస్కర్ గురు వారం తుది తీర్పు వెలువరించారు. నిందితుడు అబ్దుల్ ఖయ్యూమ్‌ను దోషిగా నిర్ధారించి 5 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానాతోపాటు బాధితురాలికి లక్ష రూపాయా ల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. విచారణ అధికారు లు, ఎస్ఐలు జాకీర్ హుస్సేన్, ఎస్.వెంకటేష్, స్పెషల్ అడీ షనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.రమాదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.ప్రతాపరెడ్డి, భరోసా టీం సభ్యులను నగర పోలీసు కమిష నర్ వి.సి. సజ్జనార్ అభినందించారు. మహిళా భద్రతా విభా గం డీసీపీ డాక్టర్ లావణ్య, ఏసీపీ ప్రసన్నలక్ష్మిలు కేసు పురోగ తిని నిరంతరం పర్యవేక్షించి దోషికి శిక్షపడేలా కృషి చేశారు.

రౌడీ షీటర్‌కు నెల రోజుల పాటు జైలు శిక్ష

చార్మినార్,మార్చి 12 ప్రభాతవార్త : బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన పాతబస్తీ కామాటిపుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ రౌడీ షీటర్‌కు న్యాయస్థానం నెల రోజుల పాటు జైలు శిక్ష విధించిందని రాజేంద్రనగర్ జోన్‌డిసిపి శ్రీనివాస్ తెలిపారు.పాతబస్తీ కామాటిపుర పోలీస్ పరిధిలో ఉన్న మహ్మద్ రియాజుద్దీన్ అలియాస్ రియాజ్ పై రౌడీషీట్ నమోదై ఉంది.గతంలో రౌడీషీటర్ రియాజుద్దీన్‌ను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద ఎగ్జిక్యూటివ్‌మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేయటం జరిగింది.కాగా బైండోవర్ సమయంలోనే రౌడీ షీటర్ రియాజ్ ఉద్దీన్ నిబంధనలు ఉల్లంఘించి కొత్త నేరానికి పాల్పడటాన్ని పోలీసులు గుర్తించారు.నింధితుడిని హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె.జ్యోతి ముందు ప్రవేశ పెట్టి గతంలో నింధితుడు ఇచ్చిన బాండ్‌ను రద్దు చేయాలని కామాటిపుర పోలీసులు కోరారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నెల రోజుల పాటు రౌడీషీటర్ రియాజుద్దీన్‌కు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని డిపిసి తెలియజేశారు.కోర్టు ఆదేశాలు మేరకురౌడీ షీటర్ రియాజ్ ఉద్దీన్‌ను కామాటిపుర పోలీసులు అదుపులోకి తీసుకుని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కెపిహెచ్‌బి కాలనీలో పేకాటరాయుల అరెస్ట్.. 2.80 లక్షలు స్వాధీనం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 12, ప్రభాతవార్త

కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై బాలనగర్ ఎస్ఓటి పోలీసులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. ముందస్తుగా అందిన పక్కా సమాచారంతో భగత్‌సింగ్ నగర్‌లోని ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు 2.80 లక్షల రూపాయల నగదు, 6 సెల్‌ఫోన్లను, 80 కాయిన్లు, 50 సెట్ల ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ కోసం కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టెస్ట్ డ్రైవ్ పేరుతో బెంజి కారును ఎత్తుకెళ్లారు

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్త: టెస్ట్ డ్రైవ్ పేరుతో తీసుకెళ్లిన విలాసవంతమైన కారును తిరిగి ఇవ్వకుండా మోసగించిన సంఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. శ్రీనగర్‌కాలనీకి చెందిన బాధితుడు సయ్యద్ అష్ఫాక్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గత ఏడాది డిసెంబరు 16న చార్మినార్ ప్రాంతానికి చెందిన అక్బర్ ఖాన్ టెస్ట్ డ్రైవ్ పేరుతో మెర్సిడిస్ బెంజ్ జీఎల్ఏ 200డి కారును తీసుకెళ్లాడు. కారు తీసుకురాకపోవడంతో అష్ఫాక్ అతన్ని నిలదీశాడు. మాయమాటలు చెబుతూ వచ్చిన అతను కొద్ది రోజులకు కారును తనతోపాటు సఫీర్ అహ్మద్, సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయదారు కార్స్ గలోర్‌తో కలిసి విక్రయించినట్లు చెప్పాడు. కారుకు సంబంధించిన డబ్బులు రూ. 25 లక్షలు చెల్లించేదుకు ఒప్పందం కుదుర్చుకొని కేవలం రూ. 2.5 లక్షలు చెల్లించి మిగిలిన మొత్తం చెల్లించలేదు. కారును తిరిగి ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డారంటూ ఆష్ఫాక్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికితోడు తనను బెదిరిస్తున్నారని, కారును అక్రమంగా విక్రయించి మోసగించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఖైరతాబాద్‌లో దోమల దండు.. ప్రజల్లో ఆందోళన

ఖైరతాబాద్, మార్చి 12 (ప్రభాతవార్త):
నగరంలోని హుస్సేన్ సాగర్ సరస్సుకు సమీపంలోని బస్తీలు, కాలనీల్లో దోమల సమస్య తీవ్రంగా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాబోయ్.. దోమలు అంటూ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దోమల కాటుతో చిన్నా పెద్దా తేడా లేకుండా జ్వరాలు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కొందరు ఆస్పత్రి పాలవుతున్నారని వారు చెబుతున్నారు.గతంలో ఎంటమాలజీ విభాగం అధికారులు తరచూ ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకునేవారని ప్రజలు గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం అలాంటి చర్యలు కనిపించడం లేదని వారు విమర్శిస్తున్నారు. కనీసం వారానికి ఒకసారి అయినా ఎంటమాలజీ విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫాగింగ్, మందులు పిచికారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిమ్స్‌కు చక్రాల కుర్చీల వితరణ

చక్రాల కుర్చీలను స్వీకరిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్తః
నిమ్స్ ఆసుపత్రిలో రోగుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వి.అశోక్‌వర్మ, హరిక దంపతులు నిమ్స్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య(నిమ్స్ ఆర్ఈడబ్ల్యుఏ) సభ్యుడు టి.ఎన్.రామరాజుతో కలిసి ఇనుప చక్రాల కుర్చీలను విరాళంగా అందించారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్పకు వారు వీటిని అందించారు. ఈ సందర్భంగా నగరి బీరప్ప మాట్లాడుతూ.. ఆసుపత్రి అభివృద్ధికి తోప్పడుతున్న దాతల దాతృత్వాన్ని ఆయన కొనియాడారు. నిమ్స్‌లో అవసరమైన సేవలను ఎప్పటికప్పుడు విస్తరిస్తున్నామన్నారు. దాతల సాయంతో ఇది మరింత విస్తరిస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రాకేష్, మీడియా రిలేషన్ అధికారి సత్యగౌడ్, రిటైర్డ్ నర్సింగ్ ఆఫీసర్ బ్రాండిన పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో రంజాన్ తోఫాలు అందజేత

రంజాన్ తోఫాలను అందిస్తున్న రాములుచౌహాన్, భారతీ నాయక్ తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్తః
రంజాన్ పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న రంజాన్ తోఫా(బహుమతు)లను గురువారం వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బంజారాహిల్స్‌లోని రోడ్ నంబరు 5లో ఉన్న బిలాల్ మస్జిద్ వద్ద ఈ రంజాన్ తోఫాలను మాజీ కార్పొరేటర్ భారతీనాయక్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు డివిజన్‌లో ఈ రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన అన్ని డివిజన్లలోనూ ఈ తోఫాలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని వ్యాఖ్యానించారు. దాదాపు 300ల మంది మైనార్టీలకు ఇక్కడ తోఫాలను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబానాయక్ , అక్బర్, మునీర్, మసూద్, రఫీక్, జావిద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 35వ వార్షికోత్సవ వేడుకలు

బండి రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 12, ప్రభాతవార్త
కూకట్‌పల్లిలోని గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వారి 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, అలాగే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అందిస్తున్న సహకారంతో క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిషప్ ఆర్ ఏ పౌల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సభ్యులు సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గాలి బాలాజీ, పుష్ప రెడ్డి,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, దినేష్ కుమార్, శివ చౌదరి, సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, నాయుడు, మదన్ మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ కొరతపై కాంగ్రెస్ దుష్ప్రచారం : పార్థసారథి


ప్రసంగిస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి

చిక్కడపల్లి మార్చి 12, ప్రభాతవార్త : దేశంలో వంట గ్యాస్ కొరత ఉందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి ధ్వజమెత్తారు. గురువారం బాగ్ లింగంపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంట గ్యాస్ సరఫరాపై వాస్తవాలను వెల్లడించారు. దేశంలో గృహ అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడా కొరత లేదని భరోసా ఇచ్చారు. అంతర్జాతీయంగా యుద్ధ పరిస్థితులను సాకుగా చూపిస్తూ దేశంలో ఎల్‌పీజీ కొరత ఉందని కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు పచ్చి అబద్ధాలని ఆయన కొట్టిపారేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి ధ్యేయమన్నారు. ఉజ్వల యోజన, డీబీటీ వంటి విప్లవాత్మక సంస్కరణల వల్ల యుద్ధ సమయాల్లో కూడా గ్యాస్ సరఫరా నిరంతరాయంగా సాగుతోందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలో ఎలాంటి యుద్ధాలు లేకున్నా గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండేవారని, బ్లాక్ మార్కెట్ దందా యథేచ్ఛగా సాగేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను గ్రహించాలని పార్థసారథి ఈ సందర్భంగా కోరారు.

సామాజిక ప్రయోజనమే కళా సాహిత్యాలకు ప్రధానం : ప్రముఖ రచయిత ప్రభాకర్‌జైని

ప్రభాకర్‌జైనిని సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, సిల్మానాయక్

నాంపల్లి, మార్చి 12 ప్రభాతవార్త : కళలకైనా, సాహిత్యానికైనా సామాజిక ప్రయోజనమే ప్రధానమని ప్రముఖ రచయిత డా. ప్రభాకర్‌జైని అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో జరిగిన 125వ పరిణతవాణి కార్యక్రమంలో జైని ప్రసంగించారు. ఈరోజుల్లో కవిత్వం వ్రాసేవారి సంఖ్య పెరగడం హర్షదాయకమేనైనా వ్రాయగానే పుస్తకాలుగా, సామాఇక మాధ్యమ వేదికలుగా ప్రచురిస్తున్నారని, ఆవిధంగా కాకుండా మళ్లీమళ్లీ చదివి మెరుగులు దిద్దుకుని ప్రచురించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత మాతృభాష, సంస్కృతులపట్ల అభిమానం, అభిరుచి పెంచుకోవాలని సూచించారు. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో ప్రభాకర్‌జైని జీవితంలో ఎన్నో కష్టనష్టాలకోర్చి వ్యక్తిగా, రచయితగా ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. ప్రభుత్వం ఓ ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తూనే కథా, నవలా రచయితగా లబ్ధప్రతిష్టులయ్యారని కొనియాడారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసంలో జైని పేరొందిన రచయితగానే కాకుండా నిర్మాత, దర్శకునిగా చేసిన కృషి శ్లాఘనీయమని, కాళోజీ సినిమా ఆయనకు అవార్డు తెచ్చిపెట్టిందని గుర్తుచేశారు. పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డా. సిల్మానాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు. చివరిగా ప్రభాకర్‌జైనిని ఘనంగా సత్కరించారు.

ఉత్సాహంగా సాగిన ఓయూ ఇంటర్ కాలేజీ మహిళల టగ్ ఆఫ్ వార్

బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ డిగ్రీ కళాశాలలో ఓయూ ఇంటర్ కాలేజీ మహిళల టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి మార్చి 12 ,ప్రభాతవార్త : బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ మహిళల టగ్ ఆఫ్ వార్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ కె. దీప్లా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. హోరాహోరీగా సాగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లలో రిషి కళాశాల, అంబెద్కర్ కళాశాల, సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ కళాశాల జట్లు ప్రవేశించాయి. చివరిగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో రిషి మహిళా కళాశాల జట్టు, ఆతిథ్య అంబెద్కర్ కళాశాల జట్టుపై విజయం సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అంబెద్కర్ కళాశాల రన్నరప్‌గా నిలిచింది. అంబెద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్ట, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి. శ్రవణ్, డాక్టర్ పాండు తదితరులు పాల్గొని విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులను అందజేశారు. క్రీడలను దిగ్విజయంగా నిర్వహించిన కళాశాల యాజమాన్యాన్ని యూనివర్సిటీ ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాణ్యతాప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి : రామచంద్రారెడ్డి

చందానగర్ సరస్వతి విద్యామందిర్‌లో ఎన్నికైన నూతన పాలకవర్గం

శేరిలింగంపల్లి,మార్చి 12 ప్రభాతవార్త : నాణ్యతాప్రమాణాలతో కూడిన విద్యను అందించటంతో పాటు పాఠశాల అభివృద్ధికి శక్తివంచన కృషిచేస్తున్నామని సరస్వతి విద్యామందిర్ పాలకమండలి అధ్యక్షులువంగల్లు రామచంద్రారెడ్డి అన్నారు. చందానగర్‌లోని సరస్వతి విద్యామందిర్ నూతన పాలక వర్గం సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన పలు అంశాలపై సభ్యుల సమక్షంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నూతన పాలక మండలి నూతన కమిటి ఎన్నికల ఏకగ్రీవంగా జరిగింది. పాఠశాల పాలక వర్గం అధ్యక్షుడిగా వంగల్లు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కాశిరెడ్డి సుదీప్ రెడ్డి, కార్యదర్శిగా మూగల రఘునందన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మాకినేని నరేంద్రప్రసాద్,కోశాధికారిగా నాగభూషణరావు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కాశిరెడ్డి శ్రీపాల్‌రెడ్డి,పులిపాటి ధీరజ్ కుమార్,పి.వి.దుర్గామహేశ్వరరావు,సలహాదారులుగా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ..సేవాభావంతో పేద విద్యార్థులకు నాణ్యతగల విద్యను అందించేందుకు సరస్వతి విద్యామందిర్ కృషిచేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి పాలకమండలి సమిష్టిగా కృషిచేస్తుందని, పాఠశాల నిర్వాహణ, విద్యా ప్రమాణాల మెరుగుదల, వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రగతిశీల విద్యార్థుల నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలక వర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప భవనాలకు మరమ్మతులు చేయాలని తహసీల్దార్‌కు వినతి

శిథిలావస్థకు చేరుకున్న రాజీవ్ గృహకల్ప భవనాలకు మరమ్మతులు చేయించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నేతలు.

నార్సింగి, మార్చి 12 ప్రభాతవార్త : హైదర్షాకోట్ డివిజన్ పరిధిలోని గంధంగూడ రాజీవ్‌గృహకల్ప ఇళ్లకు మరమ్మతులు చేయాలని కోరుతూ గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు వైఎస్సార్ హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప ఇళ్లను నిర్మించి ఇచ్చిందన్నారు. ఇప్పుడు అవి పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్నాయని, అందులో ఉన్న పేదలు మరమ్మత్తులు చేయించుకోలేక నరకయాతన పడుతున్నారని తెలిపారు. వెంటనే ఈ సమస్యపై అధికారులు స్పందించి పాడైన భవనాలకు మరమ్మత్తులు చేయించాలని తహసీల్దార్‌ను కోరినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. వినతిపత్రంను చదివిన తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ రాజీవ్ గృహకల్పలోని నివాసితులంతా కలిసి సంతకాలు పెట్టి, తీర్మాణం చేసి మాకు పంపిస్తే. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా నూతన భవనాలను నిర్మించి ఇస్తామని హామీనిచ్చారు. ఇప్పుడున్న జి+2 ను జీ+6 వరకు పెంచుకునే వీలు పడుతుందని, కొత్త వారికి కూడా ఇళ్లను కేటాయించే వీలుంటుందని వివరించారు. తహసీల్దార్ స్పందన పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషంను వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్, గణేష్, శ్రీనివాస్, హరీష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పేద ముస్లింలకు ఈద్ కా తోఫాల పంపిణీ

ఈద్ కా తౌఫాను స్వీకరిస్తున్న యాకుత్‌పురా ఇంచార్జ్ కె.రవిరాజు

చాంద్రాయణగుట్ట, మార్చి 12, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఈద్ కా తౌఫాలను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాలేద్ సైఫుల్లాహ్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా నియోజక వర్గాల ఇంచార్జులు బోయ నగేష్, కె.రవిరాజులకు అందజేశారు. నియోజక వర్గంలోని పలు డివిజన్లలో నివసిస్తున్న పేద ముస్లీంలకు ఈద్ కా తౌఫాలను బహూకరించి వారి సంతోషంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి ముస్లీం కుటుంబం రంజాన్ పండుగను ఆనందోత్సహాల మధ్య, భక్తిప్రపత్తులతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ తౌఫాలను అందించినట్లు వెల్లడించారు. అర్హులైన ముస్లీంలకు తౌఫాలను అందించి ముస్లీంల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు ధన్యవాదాలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు


ఎమ్మెల్యే వివేకానంద్‌ను సన్మానిస్తున్న సభ్యులు

పేట్ బషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త
132 జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ని కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలోని జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షించడంతో పాటుగా భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సర్వేశ్వర రావు, జగదీశ్వర రావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

- హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి

జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్తః
రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చని హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్ టి. రజనీకాంత్‌రెడ్డి అన్నారు. నిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం హైకోర్టులో రక్తదాన శిబిరం నిర్వహించారు. టీజీఎస్పీఎఫ్ డీజీపీ స్వాతిలక్రా ఆదేశాల మేరకు హైకోర్టు కమాండెంట్ సీఎస్ఓ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసనిన ఈ రక్తదాన శిబిరాన్ని ప్రొటోకాల్ రిజిస్ట్రార్ శ్రీధర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన సీఎస్ఎఫ్ జవాన్లను, అధికారులను ఆయన అభినందించారు. రక్తదాతలకు ధృవీకరణ పత్రాలను అందించారు. అనంతరం సీఎస్ఓ అన్వర్ భాష మాట్లాడుతూ.. సరైన సమయంలో రక్తం లభించక మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రమాదాల్లో ఇతర సంఘటనల్లో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అందించిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో ఏసీలు ఎంఎస్ రెడ్డి, శ్రీనివాస్‌రావు, సిఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

: మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్

సిసి రోడ్డు పనులు ప్రారంభోత్సవంలో కార్పొరేటర్

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం జరుగుతుందని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రైల్‌నగర్‌లో 22 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో డివిజన్ సమగ్రాభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డు రెడ్డి, వెంకటేష్ గౌడ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం : పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ

శంకుస్థాపనలో పాల్గొన్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 12, ప్రభాతవార్త
శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే గృహ సముదాయంలో రూ.37 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణం పనులకు పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈరోజు వాంబే గృహ సముదాయంలో రూ.37 లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం హరీష్, డీజీఎం శ్రీనివాస రాజు, మేనేజర్ ఝాన్సీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానికవాసులు పాల్గొన్నారు.

ఎలివేటెడ్ కారిడార్ బాధితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త:
రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ బాధితులకు తాను అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లోతుకుంటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశానికి కారిడార్‌లో ఆస్తులు కోల్పోతున్న వందలాది మంది బాధితులు హాజరయ్యారు. కారిడార్ అల్వాల్ జెఏసి ఇన్‌చార్జ్ డాక్టర్ పాలకుర్తి సుధాకర్ అధ్యక్షన సమావేశం జరిగింది. రోడ్డు విస్తరణను 200 అడుగులు నుంచి 120 అడుగులకు తగ్గించాలని బాధితులు డిమాండ్ చేశారు. 200 అడుగులు విస్తరణ అవసరం లేదని వంద శాతం ఆస్తులు కోల్పోతున్న వారు భారీగా ఉన్నారని పేర్కొన్నారు. అవసరం లేకున్నా ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం కూడా అరకొరగానే ఉందన్నారు. ఆస్తులకు నష్టం కలుగుతున్న నేపథ్యంలో మార్కెట్ విలువ కంటే మూడు రెట్లు నష్ట పరిహారం వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. బాధితులకు తాను అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డితో నేరుగా చర్చించడంతో పాటుగా అసెంబ్లీలో విషయాన్ని ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. అల్వాల్ రైతు బజార్‌లోని రైతులు, వ్యాపారస్తులుతో పాటుగా జివి రెడ్డి కాలనీకి చెందిన వయో వృద్ధులు ఎమ్మెల్యేకు తమ గోడును విన్న వించుకున్నారు. నష్ట పరిహారం విషయంలో కలెక్టరేట్ సిబ్బంది భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రభుత్వం పరంగా ప్రతిపాదనలు సిద్దంగా ఉన్నాయని అయినా బాధితుల సమస్యలను ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకుని వెళతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

కుత్బుల్లాపూర్ సమస్యల పరిష్కారం పట్ల అధికారులు శ్రద్ధ చూపాలి: కూన శ్రీశైలంగౌడ్

జోనల్‌కమిషనర్ పింకేశ్‌కుమార్‌కు వివతిపత్రం సమర్పిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాసరావు తదితరులు

కుత్బుల్లాపూర్, మార్చి12 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం ఏర్పడ్డప్పటినుండి నెలకొన్న సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ డిమాండ్‌చేశారు. గురువారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేశ్‌కుమార్‌కు ఆయన కాంగ్రెస్ మంది మార్బలంతో తరలివెళ్లి జోనల్ పరిధిలోని 24 డివిజన్ల సమస్యలను ఏకరువుపెట్టారు. పరిష్కరించాల్సిన పనులతోపాటు భవిష్యత్‌లో ప్రజాప్రయోజనాలకోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన జోనల్ కమిషనర్ పర్వేశ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా షాపూర్‌నగర్ డివిజన్ నాయకులు చౌడశ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్‌లతో పాటు పలు డివిజన్ల ముఖ్యనాయకులు, కార్యకర్తలు తమతమ డివిజన్లలోని ముఖ్యసమస్యలపై జోనల్‌కమిషనర్ పింకేశ్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులు , నాయకులు మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, చింతకుంట వెంకటేశ్‌యాదవ్, కృష్ణాయాదవ్, మోటేశ్రీనివాసరావు, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ కటకం జయరాం, జగద్గిరిగుట్ట సీనియర్ నాయకులు గూడ వరమ్మ ఐలయ్య, రమేశ్ మజ్రేకర్, పట్టణ సమాఖ్య అధ్యక్షులు పద్మ, దేవకరుణ, మైనార్టీనాయకులు ,లింగంయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గారావులతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో సమర్పించిన ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి వీలైనంత త్వరలో వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీఇచ్చారు.

గడప గడపకు బిఆర్ఎస్ జెండా ఎగరేయడమే మా అజెండా: నవతారెడ్డి

గోడగడియారాలను ఆవిష్కరిస్తున్న కేటీఆర్,నవతారెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి 12 ప్రభాతవార్త
శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని ఇంటింటికి కేసీఆర్ చిత్రపటాన్ని, గడపగడ పకు బీఆర్ఎస్ జెండాను ఎగరేయటమే అజెండాగా పనిచేస్తున్నామని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన చందానగర్, దీప్తిశ్రీనగర్, డివిజన్లల్లో ఇంటింటికి కేసీఆర్ చిత్రపటాన్ని, కుటుంబానికి గోడగడియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని కేటీఆర్ చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లకుండా కృషిచేస్తున్నామని, ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటింటికి కేసీఆర్ చిత్రపటాన్ని, గడపగడపకు బీఆర్ఎస్ జెండాను, కుటుంబానికి ఒక గోడగడియారాన్ని అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. త్వరలోనే రెండు డివిజన్లలో పర్యటించి శేరిలింగంపల్లి నియోజక వర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు ఆధ్వర్యంలో గోడగడియరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, సలీం,గౌస్, చందర్‌రావు,ప్రమోద్, అనంతరెడ్డి, శభనా,బాబా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళలకు రూ.2.5లక్షలు మంజూరు

చాంద్రాయణగుట్ట, మార్చి 12, ప్రభాతవార్త : అనారోగ్యతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహిళకు సీఎం సహాయ నిధి నుండి రూ. 2.50లక్షలు మంజూరైయ్యాయి. చాంద్రాయణగుట్ట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయ నగేష్ వారి పరిస్థితిని తెలుసుకొని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేశారు. అతని అభ్యర్థనను పరిశీలించిన సీఎం కార్యాలయ అధికారులు అనారోగ్యంతో బాధ పడుతున్న చాంద్రాయణగుట్ట నియోజక వర్గం, ఖాద్రి చమన్ డివిజన్, నాగులబండ ప్రాంతానికి చెందిన కుమ్మరి కురుమమ్మకు వైద్యానికి అయ్యే ఖర్చు రూ.2.50లక్షలను మంజూరు చేశారు. సంబంధిత ఎల్ఓసి పత్రాన్ని బోయ నగేష్ బాధితురాలి కుమారుడు సతీష్‌కు అందజేశారు. అందుకు వారు సీఎం రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, కాంగ్రెస్ నేత నగేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, LB నగర్ సర్కిల్-13, MRO కార్యాలయం ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్, ఇ-మెయిల్: eec4.ghmc@gmail.com
కొటేషన్ ప్రకటన
కొటేషన్ ప్రకటన నం. EE/LBNR/LBNZ/12/2025-26, తేది: 11.03.2026
పేరొందిన సంస్థల నుండి క్రింది సంతకందారునికి 16.03.2026న మ.3.00 గం. వరకు లేదా ముందు చేరే విధంగా సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. మరియు వాటిని అదే రోజున సా.4.00 గం. వద్ద తెరవబడును. క్రింద ఐటమ్‌ల యొక్క సవివర ప్రత్యేక వివరణలు మరియు స్పష్టతకు మీరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, LB నగర్ సర్కిల్-13, MMC వారిని కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును. (క్ర.సం.1), ఐటమ్ వివరణ: గుర్రం పోలిక శిల్పాలు లేదా ఏ రకమైనా-2 సం.లతో డాన్సింగ్ సెక్సెస్ ఫౌంటెన్ యొక్క సరఫరా, స్థాపన, టెస్టింగ్, కావలసిన ఐటమ్‌లను సక్రమంగా అమలుపరుస్తూ, LED లైటింగ్ మరియు అన్ని విద్యుత్ ఫిక్చర్స్ వగైరాతో వాటర్ ఫౌంటెన్ కొరకు-పెరిఫెరల్ పని (సివిల్) 50x15 పూల్ పంప్ పిట్ 4'x4'x2' 3HP సబ్ మెర్సిబుల్ పంప్ సెట్స్-3 సం.లు. పూర్తిగా. నిబంధనలు:- 16.03.2026న మ.3.00 గం. వరకు లేదా ముందు కొటేషన్‌లు స్వీకరించబడి మరియు అవి EE, సర్కిల్-13, LB నగర్, MMC కార్యాలయంలో సా.4.00 గం. వద్ద తెరవబడతాయి. 2) సవివర ప్రత్యేక వివరణలు www.mmc.telangana.gov.in లో అందుబాటులో ఉన్నాయి. 2) ఏటువంటి కారణం తెలుపకన్లేకుండానే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, LB నగర్ వారు కొటేషన్‌లు రద్దు చేయుటకుకి రిజర్వ్ హక్కు కలిగి ఉన్నారు. సంబంధిత అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, LB నగర్, సర్కిల్-13, MMC హైదరాబాద్. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, LB నగర్, సర్కిల్-13, MMC
DIPR.No.16895-PP/CL/Advt/1/2025-26, తేది: 12.03.2026

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com
E-TENDER NOTICE
The e-tender is invited from reputed transporters for Transportation of Seeds and packing Materials , from Telangana, Andhra Pradesh and Karnataka, which includes NSC, Central State Farm, Jawalgera, Sindhanur Taluk, Raichur District, Karnataka to throughout India, as given in our web-site. The Bid may be downloaded from NSC E-procurement portal https://indiaseeds.enivida.com or from NSC website www.indiaseeds.com. The last date for submission of Bids is **03.04.2026 at 15.00 Hrs. and will be opened on same day at 15.30 Hrs.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.
No. MM/-T Tender/NSC- HYD/2025-26/ (Gajanand Singh)
Dated:12.03.2026 REGIONAL MANAGER

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE-CUM-III ADDL M.M:MEDCHAL/MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No 372 of 2021
Between
V. Sravan Kumar and ANOTHERS. ...Plaintiffs
And
Masjid - E - Mohammedia Jamiat Ahl - E - Hadees rep its President, **MD. Abdul Kaleem AND Others.** ...Defendanats
D6. Masjid-E-Mohamedia Committee Jamiat Ahil-Hadees rep its president Mohammed Abdul Raheem, S/o. late.Mohammed Abdul Basheer.
D7. Mohammed Abdul Raheem, S/o. late.Mohammed Abdul Basheer,
D8. Shaik Zaheer, S/o. Shaik Hyder, R/o. 11-4-673, Chilkalguda, Secunderabad.
D9. Muhammadia Educational and Welfar Society rep its president Mohammed Abdul Raheem, S/o. late. Mohammed Abdul Basheer.
Defendant No.6,7 and 9 all are R/o. H.No: 9-146/104/F1, CMR Residency, PVN Colony, Mirjalaguda,Malkajgiri, Medchal/ Malkajgiri Dist
D10. Mohammed Layeeq, S/o. Mohammed Sadiq, R/o. 45-290, Hyder Nagar, Near Sardar Patel Nagar, Malkajgiri Malkajgiri Dist
...Defendanats
Please take notice that the plaintiffs have filed O.S.No 372 of 2021 on the file above HON'BLE court for permanent injunction, the Hon'ble court directed you 6 to 10 to appear on **17-3-2026 at 10.30 A.M,** before the above mentioned Hon'ble court failing which the matter will be decided exparte by the Hon'ble Court according to Law.
(By Order of the Court)
B. Siva Prasad
Smt. Sujana Krishna
Advocates
Flat No.202, Sai Darshan Apartments P.V.N Colony, Mirjalaguda, Malkajgiri, Hyderabad. **9391137379**
Date: 10-3-2026

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
G.W.O.P. No. 3 OF 2026
BETWEEN:
Mr. Santosh Sharma, S/o Rambabu Sharma, Age 45 yrs Occ Busienss, R/o # 13-3-600/b/9, Venkateswara Nagar, Jiyaguda, Hyderabad.
In the matter of Minor Child
Master Abhishek Sharma, S/o Mr. Santosh Sharma, Age 16 yrs Occ Student. R/o # 13-3-600/b/9, Venkateswara Nagar, Jiyaguda, Hyderabad. ...Petitioner
AND
1. Mrs. Sapna Sharma, W/o Mr. Santosh Sharma, Age 43 yrs Occ Household, R/o # 13-3-600/b/9, Venkateswara Nagar, Jiyaguda, Hyderabad.
2. ALL CONCERNED
Respondent No. 1 is formal party ...Respondents.
To:-
All others Concerned
This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR APPOINTMENT/DECLARATION OF GUARDIAN OF MINOR OF THEIR PERSONS AND PROPERTY, vide G.W.O.P. No. 3 of 2026, on the file of The Chief Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on **07-04-2026 at 10:30 AM.** It is hereby informed those having any claims/objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.
Sd/- THOMAS LLOYD
GAURAV KWATRA
SHAIK ATHAR PARVEZ
T. SESHAGIRI
5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1, ©9849179263
Email: lloyd159@rediffmail.com

ఇఫ్తార్ విందులు ఐక్యత స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

-మార్కాజి అంజుమన్ ఇ మహాదవీయ కమిటీ అధ్యక్షుడు మునవర్ ఖాన్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మార్కాజి అంజుమన్ ఇ మహాదవీయ కమిటీ అధ్యక్షుడు మునావర్ ఖాన్, మహమ్మద్ సాజీద్ తదితరులు

మలక్ పేట, మార్చ్ 12, ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మార్కాజి అంజుమన్ ఇ మహాదవీయ కమిటీ అధ్యక్షుడు మునవర్ ఖాన్ పేర్కొన్నారు. చంచల్ గూడ లో మహమ్మద్ సాజీద్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మునావర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మునవార్ ఖాన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని వివరించారు. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహమ్మద్ సాజీద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత

-మాజీ కార్పొరేటర్ రాధా ధీరజిజ్ రెడ్డి

ఆర్కే పురం మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పోచమ్మ దేవాలయం ఛైర్మన్ బాబు శ్రీనివాస్ వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, మార్చ్ 12, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి పేర్కొన్నారు. మలక్ పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయాన్ని రాధా ధీరజ్ రెడ్డి దంపతులు సందర్శించారు. దేవాలయానికి చేసిన వారికి దేవాలయం కమిటీ ఛైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో వారితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రాధా ధీరజ్ రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ దేవాలయం చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకీ రవికుమార్‌లు దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెగిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, చౌకీ రాజు, చౌకి సుమన్, రాజేష్ తాడికొండ శ్యామ్, అరవింద్, ఎం రాజ్ కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల

ఓల్డ్ మలక్ పేట్ లో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బాలాల తదితరులు

మలక్ పేట మార్చ్ 12, ప్రభాతవార్త: వేగవంతంగా అభివృద్ధి పనులను చేపట్టాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేటలో కొనసాగుతున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణం పనులను సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే బలాల పరిశీలించారు. అదేవిధంగా స్థానికంగా పేరుకుపోయిన చెత్త, చెదారాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం నాయకులు సైఫుద్దీన్ షఫీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ కానుకల పంపిణీ

చిలుకానగర్ మసీదులో రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : చిలుకానగర్‌లోని మసీద్ ఈ నూర్ ఈ మదీనాలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నేత బన్నాల ప్రవీణ్, మైనార్టీ సెల్ నాయకులు బద్రుద్దీన్‌లతో కలిసి ఆయన కానుకలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రేమ, ఐక్యత, సేవాభావానికి ప్రతీక అన్నారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటి అధ్యక్షులు హనీఫ్, కబ్రస్థాన్ కమిటి అధ్యక్షులు అబ్బూ భాయ్, కమిటి సభ్యులు అల్తాఫ్, షఫీ, గౌస్, హనీఫ్, అక్తర్, బాబా, ఫరీద్, బిఆర్ఎస్ పార్టీ నేతలు జల్లి మోహన్, కొండల్‌రెడ్డి, జగన్, పాల్గొన్నారు.

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ

బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం తనిఖీ సందర్భంగా వివరాలు తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఉద్యోగుల పని తీరుపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అడిషనల్ కలెక్టర్ తనఖీ కార్యక్రమంలో తహసీల్దార్ ఇందిరాదేవి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

-మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

తుర్కయంజాల్, మార్చి 12, ప్రభాతవార్త ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్‌లోని కోహెడలో నిర్మిస్తున్న అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం కోసం పేద ప్రజల భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా తుర్కయంజాల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అన్యాయం జరుగుతే ఊరుకునేదే లేదని న్యాయం జరిగేంత వరకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బూర నర్సయ్య గౌడ్ అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ బీజేపీ నాయకులు రైతులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ, బీసీ రైతులు సాగు చేసుకుంటున్న భూములను ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. ఆ భూముల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు ఈ రోజు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరిట రైతులకు అన్యాయం చేయడం సరికాదని ఆయన డిమాండ్ చేశారు రైతులకు న్యాయం జరిగింతవరకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కొంద్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, ఎంజాల్ శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి, విశాల్ గౌడ్, సురేష్ గౌడ్, శివ జేఏసీ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నంకు వినతి

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు తదితరులు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మీడియాతో మాట్లాడుతూ వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వడ్డెర కుల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించేలా చూడాలని డిమాండ్ చేశారు. వడ్డెర కులాన్ని బిసి జాబితా నుండి తొలగించి ఎస్‌టి జాబితాలో చేరుస్తామని అప్పటి సిఎం వైఎస్ఆర్ జడ్చర్ల బహిరంగసభలో ప్రకటించారని గుర్తు చేశారు. ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ఎంపిగా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని ఎస్టీ చేర్చాలని కెసిఆర్‌కు లేఖ రాశారని తెలిపారు..2018లో మెదక్ జిల్లా ముత్తంగి వడ్డెర సంఘం బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని, అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపిస్తానని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు దీని గురించి మరిచిపోయారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల నగేష్, రాష్ట్ర కార్మిక సంఘ ఉపాధ్యక్షులు కొడదల అంజయ్య, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కస్తూరి సత్యం, రంగారెడ్డి జిల్లా సలహాదారులు ఒర్సు వెంకట రావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఒర్సు రాజు, వరికుప్పల శ్రీను, పలువురు వడ్డెర నాయకులు పాల్గొన్నారు

బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో దాహం దాహం

-తాగడానికి గుక్కెడు నీళ్లు లభించని కార్యాలయం
-బిల్లులు చెల్లించకపోవడంతో ఆగిన బబుల్స్ సరఫరా
-ఎవరి బాటిళ్లు వారే తెచ్చుకుంటున్న ఉద్యోగులు, సిబ్బంది
-ఎండాకాలంలో ఆఫీస్‌కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు

బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముఖ్య సర్కిల్‌లలో ఒక్కటైన బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో గుక్కెడు తాగు నీళ్లు లేని దౌర్భాగ్య స్థితి నెలకొంది. గత రెండు వారాలుగా సర్కిల్ కార్యాలయంలో తాగు నీరు లేకున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారు. అసలే ఎండాకాలం కావడం క్రమేణా వేసవి తాపం పెరుగుతున్నా ఇక్కడి కార్యాలయంలో తాగు నీటి సదుపాయం లేకపోవడం గమనార్హం. దీంతో కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందితో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వరకు ఉన్న బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు పునర్విభజన జరిగిన జిహెచ్ఎంసిలో విలీనమైన సంగతి అందరికీ తెలిసిందే. రెండు కార్పొరేషన్ ప్రాంతాలు కలిపి మొత్తం ఆరు డివిజన్లు ఏర్పడి బడంగ్‌పేట్ కేంద్రంగా సర్కిల్ కార్యాలయం (పాత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్) కిందకు వచ్చాయి. అయితే ప్రతి రోజూ సర్కిల్ కార్యాలయానికి దాదాపు వంద మందికి పైగా వివిధ డివిజన్ల నుండి ప్రజలు పనుల నిమిత్తం వస్తుంటారు. అదే విధంగా కేవలం సర్కిల్ కార్యాలయంలోనే వివిధ విభాగాలకు చెందిన వందకు పైగా సిబ్బంది ఇక్కడ పని చేస్తుంటారు. అయితే సర్కిల్ కార్యాల యంలో రెండు వారాల క్రితం ఉన్నఫలంగా ఫిల్టర్ వాటర్ (మంచి నీరు) బబుల్స్ సరఫరా బంద్ కావడం జరిగింది. దీంతో తాగు నీరు లేక ఉద్యోగులు, సిబ్బందితో పాటు సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పని చేసే వారైతే ఇంటి నుండే వాటర్ బాటిళ్ల తెచ్చుకుంటూ దాహ్ ర్తిని తీర్చుకుంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో కొందరైతే రెండేసి బాటిళ్లు తెచ్చుకుంటున్నారు. ఇకపోతే సందర్శకులకు మాత్రం గుక్కెడు నీరు దొరకని పరిస్థితి నెలకొంది. అయినా సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చూసే అధికారి మాత్రం మంచి నీటి సమస్యను ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయంలో మెయింటేనెన్స్ పనులు చేసే కాంట్రాక్టర్‌కు గడచిన సంవత్సర కాలంగా బిల్లులు చెల్లించకపోవడంతో మంచి నీటి బబుల్స్ సరఫరాను నిలిపివేసినట్లు తెలిసింది.

ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి ర్యాలీ

ప్రపంచ శాంతిని కోరుతూ ఉప్పల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ ప్రతినిధులు, విద్యార్థులు దృశ్యం.

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా ఉప్పల్‌లో గురువారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ స్థానిక నేత మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఉప్పల్ గ్రామ పెద్దలు సల్ల వీరారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, వాకిటి బుచ్చిరెడ్డి, బజాజ్ జగన్నాధ్ గౌడ్, వీరేశం, మందముల అంజి రెడ్డి, శామీర్‌పేట యాది రెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ, సంతోష్, సహకార్, జీవన్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, షామీర్పేట్ రాకేష్ రెడ్డి, గోపాలకృష్ణ, టి కృష్ణారావు, రఘురామయ్య, శివ ప్రసాద్, సప్తగిరి రెడ్డి ఎం. పవన్, ఉపేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పబ్బతి శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు కల్పనా రెడ్డి, పూడూరి జితేందర్ రెడ్డి, అన్య బాలకృష్ణ, వేముల సంతోష్ రెడ్డి, సల్ల సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యుద్ధాల వలన సమస్యలు పరిష్కారం కావని, శాంతియుత చర్చలు, సంభాషణలు, దౌత్య మార్గం ద్వారా ప్రాంతీయ సమస్యలు పరిష్కరించుకోవాలని అభిప్రాయపడ్డారు. యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రధాన రహదారిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, చింతల నరసింహారెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, పంగ రాజేష్ రెడ్డి, కాయ హనుమంతు, బూత్కూరి సాయి, గడ్డం పాపి రెడ్డి, నాగుల సురేష్, జి సంతోష్ ,ముదిగొండ జగన్, రాఘవేంద్ర, ఆగిరి సంతోష్, ముక్కు ప్రవీణ్ రెడ్డి, పలువురు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక కార్యక్రమాలు

-లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి

ప్రతిభా పాటవాలు కనబరచిన విద్యార్థులను అభినందిస్తున్న లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: లార్డ్స్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లార్డ్స్ గ్రూపు పాఠశాలల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డిలు వెల్లడించారు. బాలాపూర్ మండలం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని మీర్‌పేట్ ఆర్ఎన్‌రెడ్డినగర్‌లోనున్న శ్రీ విద్యావాణి లార్డ్స్ పాఠశాలలో క్రీడో - క్రిసలీస్ పేరిట ప్రత్యేక అకాడమిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఉద్దేశించిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా విధానంలో లార్డ్స్ పాఠశాలలు ప్రత్యేక విధానాన్ని అవలంబిస్తున్నాయనీ వీటి ద్వారా విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టడం జరుగుతున్నదని వివరించారు. విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి క్రీడో-క్రిసలీస్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారు స్పష్టం చేశారు. క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యతనిస్తూనే విద్యార్థుల్లో ఉన్నత విలువలను పెంపొంచడానికి కృషి జరుగుతున్నదని వారు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా లార్డ్స్ పాఠశాలలు పని చేస్తున్నాయని బీరప్ప, శ్రీనివాస్‌రెడ్డిలు స్పష్టం చేశారు. కాగా క్రీడో-క్రిసలీస్ కార్యక్రమాల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ విద్యార్థులను ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ బీరదార్ కిషన్‌రావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులు అరెస్టు

అత్తాపూర్ మార్చి 12, ప్రభాతవార్త : గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అత్తాపూర్ పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు.సిఐ నాగేశ్వర్ రావు వివరాల ప్రకారం...మహారాష్ట్రకు చెందిన షేక్ షోయాబ్ (22),మహమ్మద్ నదీమ్ (19)లు అదేరాష్ట్రానికి చెందిన షేక్ అల్లు,ఒబైద్ లాల,షేక్ అర్సలాన్, యూసుఫ్, అమీర్,సోహెల్,షేరాల వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నగరంలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు.గురువారం పక్కా సమాచారంతో పివి నరసింహ రావు పిల్లర్ నెంబర్ 254 వద్ద ఇద్దరు యువకులు ఎండు గంజాయిని విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.వారి నుండి 1.743 గ్రాముల గంజాయి,రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.మరో ఆరు మంది నిందితులు పరారిలో ఉన్నారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా చీకోటి ప్రవీణ్

చీకోటి ప్రవీణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

సైదాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా సీనియర్ బిజెపి నాయకులు, హిందు ధర్మరక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చీకోటి ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. నూతనంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన చీకోటి ప్రవీణ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపిని మరింత బలోపేతం చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ రానుందన్నారు. జిహెచ్ఎంసితో పాటు మిగిలిన రెండు కార్పొరేషన్లలో బిజెపి విజయబావుటా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

బిజెపి సీనియర్ సిటిజన్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా సుభాష్ చందర్జీ

సుభాష్ చందర్జీని సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

సైదాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: బిజెపి సీనియర్ సిటిజన్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా సీనియర్ బిజెపి నాయకులు, జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. బిజెపిలో తొలిసారిగా సీనియర్ సిటిజన్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన సుభాష్ చందర్జీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బిజెపిలో ఇప్పటి వరకు సీనియర్ సిటిజన్ సెల్ లేదని, అయితే తన నుండే సీనియర్ సిటిజన్ సెల్ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపిని మరింత బలోపేతం చేయడంతో పాటు, సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.

నిరంతరం సేవా కార్యక్రమాలు

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి, నిర్మలగణేష్‌నేత

ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త: రాజకీయాల్లో ఉంటే నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగించవచ్చని టీపీసీసీ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణపురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల ఆధ్వర్యంలో గురువారం కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన సేవా కార్యక్రమానికి భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై 750మంది విద్యార్థులకు పండ్లు, పెన్నులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఉంటూనే సామాజిక బాధ్యతగా నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, ఖిల్లామైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, స్కూల్ ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, సెక్రటరీ ప్రసాద్, అకాడమీ కోఆర్డినేటర్ మాధురి, జగన్నాథం, నర్సింగ్, శివప్రసాద్, దొర్నాల చంద్రమౌళి, వనం వెంకటేశం, గజం వెంకటేశం, జెల్లా నరేందర్, రమాదేవి, సుజాత, స్రవంతి, అశ్విత పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయవద్దని అవగాహన

కాలనీవాసులతో మాట్లాడుతున్న శశిధర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త: రోడ్లు కాలనీలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చైతన్యపురి డివిజన్ భవానినగర్ ద్వారకాపురం కాలనీలలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఇంటింటికి తిరుగుతూ రోడ్లపై చెత్త వేయవద్దని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పారిశుద్ధ సిబ్బంది కూడా రోడ్లపై ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటేష్, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ విజయయాత్రకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలి

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త: శ్రీవీరహనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీకి ఆటంకం లేకుండా రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, మాజీ కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, ఆకుల శ్రీవాణిలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు గురువారం వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యనగర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి శ్రీవీరహనుమాన్ విజయయాత్ర ఏప్రిల్ 2న ఉదయం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈయాత్ర చంపాపేట్, కొత్తపేట, దిల్‌సుఖ్ నగర్, మలక్‌పేట, కోఠి ద్వారా ప్రధాన ర్యాలీతో తాడ్ బంద్ హనుమాన్ టెంపుల్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సరూర్నగర్ కట్టవద్ద ఓల్డ్‌పోస్టాఫీస్ ఎక్స్ రోడ్డు మహాలక్ష్మి టెంపుల్ వరకు భారీ పైప్‌లైన్ నిర్మా ణం కోసం రోడ్డంతా తవ్వకాలతో దీనివల్ల ర్యాలీకి ఆటంకం కలిగే అవకాశం ఉందని, పనులు త్వరగా పూర్తి చేయించాలని కోరారు.

ఇన్‌స్పైర్ మనక్ అవార్డు కోసం ఎంపికైన విద్యార్థి ప్రాజెక్ట్

-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహం

మల్కాజిగిరి మార్చి12,ప్రభాతవార్త : ఇన్‌స్పైర్ మనక్ అవార్డు 2025-2026 కోసం ఎంపికైన విద్యార్థి ప్రాజెక్ట్‌కు మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహం అందించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి బి. రంగప్ప రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ కావడంతో విద్యార్థినిఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థి రూపొందించిన ప్రాజెక్ట్ వివరాలను ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు. అనంతరం తన ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం హెచ్ఓడీతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఈ ప్రాజెక్ట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి పాఠశాలతో కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే అన్వేషణ సైన్స్ ప్రాజెక్ట్ భాగంగా విద్యార్థికి అవసరమైన సాంకేతిక సహకారం అందించి ప్రోటోటైప్ రూపొందించి తనకు చూపించాలని ఆదేశించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఇటువంటి ప్రయత్నాలను తాను ఎప్పుడూ ప్రోత్సహిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రంగప్ప భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ సమావేశాన్ని మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ సమన్వయం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. రవి కిరణ్, హెడ్ మిస్ట్రెస్ చి. ఉషా రాణి, మెంటర్ ఫిజిక్స్ టీచర్ జి. అశోక్, విద్యార్థి బి. రంగప్ప తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శారదా లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో లక్ష పుష్పార్చన

లక్ష పుష్పార్చన పూజలు చేస్తున్న జిల్లెలగూడ డివిజన్ సీనియర్ నాయకుడు చల్లా బాల్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రినగర్‌లోనున్న శ్రీ శారదా లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో గురువారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పరమపూజ్య శ్రీమత్‌జగద్గురు శంకరాచార్య శ్రీ స్వయంప్రకాశ సచ్చితానంద సరస్వతి మహాస్వామి మంగళ శాసనములతో నిర్వహిస్తున్న ఆలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు లక్ష పుష్పార్చనను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా స్థానిక జిహెచ్ఎంసి జిల్లెలగూడ-59 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లా బాల్‌రెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్లా కవితా బాల్‌రెడ్డిలు హాజరై లక్ష పుష్పార్చన పూజలు చేశారు. అనంతరం శ్రీ శారదా లక్ష్మీనర్సింహ స్వామి దర్శనం తర్వాత సచ్చితానంద సరస్వతి మహాస్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. లక్ష పుష్పార్చన కార్యక్రమంలో ఆలయ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బీరం రాజేశ్వర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్, ప్రేమ్‌చంద్రారెడ్డి, బీరం భాస్కర్‌రెడ్డి పలువురు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ సర్కిల్‌లో వ్యర్థాల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్

వ్యర్థాల తరలింపు డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్న బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో వ్యర్థాల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో మీర్‌పేట్ పెద్ద చెరువు కట్ట వద్ద, రైతు బజార్ సమీపంలో డ్రైవ్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో విచ్చలవిడిగా వేసిన భవన నిర్మాణ వేస్టేజి, కూల్చివేతల వ్యర్థాలు తదితర వాటిని తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డిసి మాట్లాడుతూ రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్తా చెదారం గానీ, వ్యర్థాలను గానీ వేయవద్దనీ స్వచ్ఛ బడంగ్‌పేట్ సర్కిల్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఇ అభినయ్‌కుమార్, ఎఇ గంగా ప్రసాద్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నర్సింహ, సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, సిబ్బంది మహేందర్‌తో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడల్లో రాణించిన శివరాంపల్లి విద్యార్థులు

అత్తాపూర్ మార్చి 12, ప్రభాతవార్త : విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా స్థాయి పాఠశాలలకు సంబంధించిన కబడ్డీ,ఖోఖో, వాలిబాల్ ,అథ్లెటిక్స్ పోటీలను సరూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివరాంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శివరాంపల్లి పాఠశాల విద్యార్థులకు కబడ్డి బాలికలు మొదటి బహుమతి ,కబడ్డి బాలురు మొదటి బహుమతి,బాలుర విభాగంలో ఖోఖోలో ద్వితీయ బహుమతిలు గెలుపుపొందారు. గురువారం పాఠశాలలో ప్రతిభకనబర్చిన విద్యార్థులను ఎంఈఓ శంకర్ రాథోడ్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గెలుపొందిన విద్యార్థులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో జిల్లా పేరు నిలబెట్టాలని సూచించారు.అదేవిధంగా పిఎం శ్రీ నిధుల నుండి విద్యార్థులకు క్రీడాదస్తులు ,పరికరాలు లాంగ్ జంప్ ఫిట్ వంటివి ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనే అవకాశం ఉందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్ ,అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి తెలిపారు.